

సీతారాం 'ఏచూరి'కి నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక అయ్యప్ప గుడి ప్రాంతంలోని ఆటో స్టాండ్ వద్ద కార్మికులు ఇటీవల మతి చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్ . రూరల్ కమిటీ సభ్యులు డి సంపత్ కుమార్.శాఖ కార్యదర్శి ఎస్కే ఇర్ఫాన్ కె కృష్ణమూర్తి,ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కష్ణారెడ్డి. శంకర్ నరసింహరెడ్డి వెంకటేశ్వర్లు సిఐటియు, నాయకులు కార్మికులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

పేదలకు ఆరు అంకణాలు ఇవ్వలేరు..

వైసిపి నేతలకు 120 ఎకరాలు అప్పగింత..!

కావలి అధికారుల నిర్వాహకం - ప్రభుత్వ భూమి వాటాలేసుకున్నారు..

నిరుపేదలు జానెడు ఇంటి స్థలం (ఆరుఅంకణాలు) అడిగితే రెవెన్యూ , భూ రికార్డులు తిరిగేసి , నిబంధనలు చూపించే అధికారులు , నాటి అధికార వైసిపి నేతలు అడిగిందే తడువుగా ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పగించినట్లు బయటపడింది..కావలి మున్సిపాల్టీ పరిధిలో 120 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, రియల్ ఏస్టేట్ వ్యాపారాలు చేశారు...ఇందుకు కావలిలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీ, నుడా, అధికారులు ఊడిగం చేశారు.. అధికారపార్టీ నేతలకు ఎదురుచెప్పలేక ప్రభుత్వ భూమిని అప్పగించారు. మధ్యతరగతి ఉద్యోగులు, చిన్నచిన్న వ్యాపారులు రియల్ ఏస్టేట్ భూములు కొనుగోలు చేసి నిండా మునిగి పోయారు..కావలి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వారి అనుచరులు సాగించిన భూ దందాలో అధికారులు బాగస్వామ్యులుగా నిలిచారు..ఇప్పటి అధికారులకు అది ప్రభుత్వ భూమిగా కనిపిస్తోంది..వైసిపి మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే అంతే సంగతులు..

కావలిలో వైసిపి నేతలు అక్రమించిన ప్రభుత్వ భూమి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అధికారం ఉంటే చట్టాలు చుట్టాలు అవుతాయి..అధికారులు బంధువులు అవుతారు...కావలి పట్టణంలో అది జరిగింది.. 2019 నుంచి 2024 వరకు వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ఇక్కడ పనిచేసిన ఆర్‌డిఒలు, తహశీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, నుడా అధికారులు తమ విధులను మరిచిపోయారనే విమర్శలు వస్తున్నాయి. అధికారపార్టీ నేతలకు తెలియకుండా తట్టమట్టి తరలించే పరిస్థితి లేని సమయంలో ఏకంగా కావలి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల మున్సిపాలిటీ పరిధిలో సుమారు 120 ఎకరాలు ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేశారు. ప్రభుత్వం మారడంతో ఈ విషయం బయటపడింది. స్వయంగా కావలి మున్సిపల్ కమిషనర్, తహశీల్దారులు శ్రావణ్‌కుమార్‌లు ఆధారాలతో బయటపెట్టారు. ఐదేళ్లు ఇంత జరిగినా ఆర్‌డిఒ, తహశీల్దారులు కావలిలో పనిచేశారా ? లేదా అనే అనుమనాలు వస్తున్నాయి. ఎక్కడైనా నిరుపేదలు తలదాచుకోడానికి ఆరు అంకణాల స్థలం ఇవ్వాలని కోరితే రెవెన్యూ భూ రికార్డులు బయటకు తీసి, నిబంధనలు చూపించే అదికారులకు ఇంత పెద్ద భూ కుంభకోణం కనిపించలేదా ? కనిపించినా పట్టించుకోలేదా..? వైసిపి నేతలు భూ ఆక్రమణలో అధికారుల పాత్ర ఎంత ? రియల్ ఏస్టేట్ ద్వార వచ్చిన లాభాలు అధికారులకు పంచారా ? అనే అనుమనాలు కావలి వాసులను పీడిస్తున్నాయి. కావలి ప్రాంతంలో మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సన్నిహితులు మన్నెమాల సుకుమార్‌రెడ్డితోపాటు వారి బంధువులు, స్నేహతుల పేరుతో భారీ రియల్ ఏస్టేట్ వ్యాపారాలు సాగాయి. ఇదే సమయంలో అనేక వెంచర్లు వేశారు. మధ్యలో అక్కడక్కడా ప్రభుత్వ భూమి అడ్డం వచ్చింది. ప్రభుత్వం మనదే కదా అని ఆ భూములు మొత్తం తమ వెంచర్లలో కలిపేసుకున్నట్లు ప్రస్తుత అదికారులు గుర్తించారు. గత అధికారులకు విషయం తెలిసినా అదికారపార్టీ నేతలకు ఎదురుచెప్పలేక రికార్డు తారుమారు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ భూములు ఆక్రమించుతుంటే రెవెన్యూ అధికారులు కళ్లు అప్పగించి చూశారని తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ అధికారులు గట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు చేశారని సమాచారం. ఇరిగేషన్ కాలువలు, గుంటలు, పూడ్చి వేసి, అక్కడ ఇంటి పాట్లు వేస్తుంటే ఇరిగేషన్ అధికారులు కాపాల కాచినట్లు చెబుతున్నారు. నుడా అధికారుల అనధికార లేవుట్స్‌కు అనుమతి ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పుడు అధికారులు అసల విషయం బయటపెడుతున్నారు..

ప్రభుత్వ భూమి 120 ఎకరాలు అమ్మేశారు..!

కావలి మున్సిపాలిటీ పరిధిలో 120 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమించి రియల్ ఏస్టేట్ చేశారని, మున్సిపల్, రెవెన్యూ అధికారులే చెబుతున్నారు. గత ఐదేళ్లలో ఈ శాఖ అధికారులే దగ్గరుండి ఆక్రమణలు ప్రోత్సహించారనే ఆరోపణ లున్నాయి. రియల్ ఏస్టేట్ కోసం వెంచర్లు వేశారు. మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిని కలిపేసుకున్నట్లు తెలుస్తోంది. 70 ఎకరాలు ప్రభుత్వ గుంటలు, పంట కాలువలున్నాయి. మరో 50 ఎకరాలు వివిధ రకాల ప్రభుత్వ భూములు ఉన్నట్లు విచారణలో తేలింది. సర్వేనెంబర్ 1855 కాటా శ్రీనివాసులురెడ్డి, ఆక్రమించారు. ఇదే పేరుతో అనేక సర్వేనెంబర్ల కింద భూమి ఆక్రమించినట్లు తెలుస్తోంది. సర్వేనెంబర్ 1282లో కస్తూరిగుంటలో మాజీ ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి బావమర్దుల పేరుతో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. పక్కింలగుంట పోరంబోకు స్థలంలో మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఆధీనంలో 1-60 సెంట్లు ఉన్నట్లు తెలిసింది. మొత్తం ఆక్రమణలు కాటా శ్రీనివాసులురెడ్డి, జనిగర్ల మహేంద్ర, జంపాని మాధవరావు, సమాది కృష్ణ, శంకర్‌బాబుల్‌రెడ్డి, తదితరుల పేరుతో 120 ఎకరాలు అక్రమణలో ఉన్నట్లు అధికారుల గుర్తించారు. అప్పటి అధికారపార్టీ నేతలు ఆక్రమిస్తుంటే, కావలిలో అధికారులు ఏమి చేస్తున్నారని, వారి వాట ఎంత అనే అనుమానాలు వస్తున్నాయి. ఈ విషయంపై మున్సిపాలిటీ, రెవెన్యూ అదికారుల ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవడంతోపాటు, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి..

ప్రభుత్వ భూమిలో జెసిబిలతో కాలువలు తీస్తున్న దృశ్యం

పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టిసారించి జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటివసతి, విద్యుత్ మొదల్కైన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్నిశాఖల అధికారులు కషిచేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జడ్ఎం శేఖర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపాధి కల్పనా అధికారి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

టిడిపిలో చేరిన వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి నెల్లూరు

పలువురు వైసిపి కార్పొరేటర్లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అమరావతిలోని ఉండవల్లి సిఎం నివాసంలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ 14 మంది వైసీపీ కార్పొరేటర్లు, ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన వారిలో 3వ వార్డు కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, 4వ వార్డు కార్పొరేటర్ పి.ప్రత్యూష, 5వ వార్డు కార్పొరేటర్ ఓ.రవిచంద్ర, 6వ వార్డు కార్పొరేటర్ ఎమ్.మస్తానమ్మ, 10వ వార్డు కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, 11వ వార్డు కార్పొరేటర్ గోతం అరుణ, 14వ వార్డు కార్పొరేటర్, రాష్ట్ర వైసీపీ ప్రధానకార్యదర్శి కర్తం ప్రతాప్ రెడ్డి, 15వ వార్డు కార్పొరేటర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, 16వ వార్డు కార్పొరేటర్ వి.శ్రీకాంత్ రెడ్డి, 47వ వార్డు కార్పొరేటర్ పొట్లూరు రామకష్ణ, 48వ వార్డు కార్పొరేటర్ షేక్ ఇంతియాజ్, 49వ వార్డు కార్పొరేటర్ వి.రాజేశ్వరి, 51వ వార్డు కార్పొరేటర్ కాయల సాహిత్య, 54వ వార్డు కార్పొరేటర్ షేక్ సఫియా బేగం, కో-ఆప్షన్ మెంబర్ షేక్ జమీర్‌తో పాటు వైసిపి ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ ఉన్నారు. తామంతా టీడీపీలో చేరుతామని మంత్రి నారాయణకు వారు ఆశ్రయించారు. ఇందుకు సుముత వ్యక్తం చేసిన మంత్రి నారాయణ... వారందరినీ నారా లోకేష్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు.

టిడిపిలో చేరిన వైసిపి కార్పొరేటర్లు

మాట్లాడుతున్న నాయకులు

24న జిల్లా స్థాయి పాటల పోటీలు

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రముఖ సినీ గాయకుడు ఎస్ పి బాలసుబ్రమణ్యం 4వ వర్ధంతిని పురస్కరించుకొని ఎస్ పి బాలసుబ్రమణ్యం పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న జిల్లాస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్య దర్శులు డాక్టర్ బి రాజేశ్వరరావు, ఆర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరంలోని 16వ డివిజన్, ఆదిత్య నగర్, ఎస్పీ బాలసుబ్రమణ్యం పార్క్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మరిన్ని వివరాలకు కళాంజలి శ్రీనివాసులు 9885665530 ను సంప్రదించాలన్నారు.

స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :

మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా జట్ల ఎంపికలు నిర్వ హిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వే ణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ క్రీడలకు సంబందించిన వి వరాలను గురువారం ఆయన మీడియాకు విడుదల చే శారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయి స్కూల్ గేమ్స్ కు సంబంధించి ఈనెల 20, 21 తేదీల్లో క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ జరుగు తుందన్నారు. ఈ మేరకు కబడ్డీ, కోకో, వాలీబాల్, యో గ, బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్, టోర్నమెంట్ కమ్ ఎంపి కలు జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు 26 వ పొగాకు వేలం కేంద్రం పరిధిలోని ఆదర్శ గ్రామమైన వెంపాడు గ్రామంలో "ఎక్ పేడ్ మా కె నామ్" అనే కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు "స్వచ్ఛత హి సేవ- 2024 " కార్యక్రమం గురించి వేలం నిర్వహణ అధికారి చైన్ రాం మీన, సీనియర్ గ్రేడింగ్ అధికారి వి. శివ కుమార్ విస్తత అవగాహన కల్పించారు. పొగాకు బోర్డు సిబ్బంది, వేంపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు

ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం మంచి శుభపరిణామం అని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. గురువారం విద్యుత్ శాఖ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ టెన్నిస్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఉద్యోగుల మానసికోల్లాసానికి దోహద పడటమే కాకుండా ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొం దిస్తాయన్నారు. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్(ఎఫ్ఏసి) వై.లక్ష్మీ నరసయ్య, కష్ణపట్నం చీఫ్ ఇంజనీర్ కె.సుధీర్ బాబు పాల్గొన్నారు.

స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన

వెంకటాచలం :విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ -4 ఆధ్వర్యంలో కాకుటూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛత హి సేవ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ యూనిట్ -4 కెమిస్ట్రీ విభాగం వలంటీర్లు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. యూనిట్ ఫోర్ వలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమ ఉద్దేశాలను వివరించారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ -4 ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. వి సుబ్బారెడ్డి ఉన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం జాతీయ బాలల హక్కుల కమిషన్ ఆదేశాలను అనుసరించి పౌష్టికాహార మాసోత్సవాలు సెప్టెంబర్ 1నుంచి 30 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కందుకూరు పట్టణం పద్మావతి ఫంక్షన్ హాల్‌లో మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ , వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సీడీపీఓ కె. శర్మిష్ట అధ్యక్షతన కందుకూరు పట్టణంలో పౌష్టికాహార మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి మాట్లాడారు. వరల్డ్ విజన్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ యెషయా, కషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ నిహారిక, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఇంటూరి పద్మావతి,మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సిడిపిఓ కె. శర్మిష్ట, ఉలవపాడు సి డి పి ఓ అరుణ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఉన్నారు.

లింగసముద్రం మండలంలో..

ప్రజాశక్తి - కలింగసముద్రం :

మండలంలోని పెద్దపవని సెక్టార్ పరిధిలోని అన్నెబోయినపల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మాసోత్స వాలను ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ సూచనల మేరకు సూపర్వైజర్ నాగలక్ష్మి పర్యవేక్షణలో అంగన్వాడి టీచర్ శైలజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవలసిన వంద రోజులు సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి వివరి ంచారు. శ్రీమంతపు వేడుక,పరిసరాల పరిశు భ్రత,చేతుల శుభ్రత గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పి.శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఉద్యానవన సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో కందుకూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఆత్మ / జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు జిల్లా వారు కందుకూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పిడి డాక్టర్ . జి శివ నారాయణ, డి మాలకొండయ్య డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ కషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి ప్రసాద్ బాబు, నెల్లూరు జిల్లా వనరులు కేంద్రం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు సి . మారుతీ దేవి, జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం శేషగిరి , లక్ష్మీనారాయణ ఇఫ్కో మేనేజర్ నెల్లూరు జిల్లా, కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ, ఐదు మండలాల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు. ఆత్మ పిడి డాక్టర్ జి శివనారాయణ రైతులు వ్యవసాయ శాఖ సలహాలు,సూచనలు పాటించాలన్నారు. డి. మాలకొండయ్య వ్యవసాయం గురించి వివరించారు. ఇంకా సి. మారుతీ దేవి, ఇఫ్కో కంపెనీ మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడారు.

'టిఆర్ఆర్'లో ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆర్టీఎస్ లక్ష్మి కుమారి, డాక్టర్ పి. రత్నావళి విచ్చేశారు. కందుకూరు ప్రభుత్వ వైద్యశాల ఆయుష్ విభాగంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆర్ టి ఎస్ లక్ష్మి కుమారి మాట్లాడారు. ఆయుర్వేద వైద్య విశిష్టత, మనిషి తన జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులు ,పౌష్టికాహార ప్రాధాన్యత మొదలగు అంశాలను గూర్చి మాట్లాడారు. హోమియోపతి విభాగంలో మెడికల్ ఆఫీసర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పి. రత్నావళి మాట్లాడుతూ శరీరంలోని రక్షణ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ కరుణకుమార్,తెలుగు అధ్యా పకులు డాక్టర్ కె. సుజాత, షేక్ షానాజ్ బేగం,కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ కె.వి.పద్మావతి , డాక్టర్ రామకృష్ణ ఉన్నారు.

'బాలినేని'కి జనసేన అభినందనలు

ప్రజాశక్తి -నెల్లూరు

మాజీ మంత్రి, జనసేన పార్టీ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరడం అభినందనీయమని జిల్లా జనసేన పార్టీ సీనియర్ నేత, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ లను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లపై ప్రజల్లో నమ్మకం ఏర్పడిందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని భావించి అనేక మంది నేతలు జనసేన పార్టీ వైపు క్యూ కడుతున్నారని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ లాంటి మనసున్న మారాజు రాష్ట్రాన్ని పాలిస్తే ఎలా ఉంటుందో ప్రజలందరూ చూస్తున్నారని చెప్పారు. జనసేన పార్టీ తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని నూనె మల్లికార్జున్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వేములపాటి అజయ్ కుమార్ సారథ్యంలో జిల్లా జనసేన పార్టీ మరింతగా బలోపేతం అవుతుందన్నారు.

లోకేష్‌కు విరాళం అందజేత

ప్రజాశక్తి- కందుకూరు

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు.విజయవాడ వరద బాధితుల కోసం కందుకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు విరాళంగా ఇచ్చిన రూ. 8,11,063 చెక్కు రూపంలో లోకేష్‌కి అందజేశారు. దాతలను, వారిని ప్రోత్సహించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావును లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

పూర్వ విద్యార్థి వితరణ

ప్రజాశక్తి - లింగసముద్రం :

మండలంలోని ముత్యాలపాడు మెయిన్ పాఠశాల పూర్వ విద్యార్థి గ్రామానికి చెందిన పాదర్తి వెంకట లీలాకష్ణ రూ. 20 వేలు విలువ చేసే వాటర్ కూలర్ ను విద్యార్థులకు ఉపయోగపడు సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాసులకు అందజేశారు.తండ్రి పాదర్తి పురుషోత్తం,తల్లి వెంకట సత్యవతి, ఉపాధ్యాయురాలు శారద విద్యార్థులు పాల్గొన్నారు .

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం

విఆర్ కోట మన్నేరులో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం రావడంతో గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఎస్ఐ షేక్ మహబూబ్ సుభాని వెళ్లారు. ఇసుక ట్రాక్టర్ ని అదుపులోకి పోలీస్ స్టేషన్ కు తరలించారు. విఆర్ కోట మన్నేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను విఆర్ కోట శివారులో అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేశారు.

జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ 19 బాల ,బాలికల బాస్కెట్‌బాల్ క్రీడా జట్ల ఎంపికలు కందుకూరు గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి సుమారు 50 మంది బాల బాలికలు పాల్గొన్నారు. నైపుణ్యం కలిగిన బాల బాలికలను జిల్లా స్థాయి బాస్కెట్బాల్ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారు. ఈ ఎంపిక కార్యక్రమంలో పీడీలు టి సుబ్బారావు , కే శంకర్రావు, వేణుగోపాల్ రెడ్డి , సయ్యద్ జిలాని బాషా పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-కందుకూరు

మున్సిపల్ కమిషనర్ కె అనూష సూచనల ప్రకారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి ద్వారా పారిశుధ్య సిబ్బందితో నాంచారమ్మ కాలనీ ,పంచాయతీరాజ్ ఆఫీస్ వెనక భాగం ,గున్నం కట్ట ఏరియా,విక్కిరాలపేట రోడ్డులోని సంతోష్ నగర్ ఏరియాలలోని మురుగు కాలువలు శుభ్రం చేయించారు. పిచ్చి మొక్కలను తొలగించి చెత్త పోగులను ట్రాక్టర్ ద్వారా తీయించిదోమల లార్వా నిర్మూలన మందును కాలవలలో స్ప్రే చేయించారు.

కాంగ్రెస్ శాంతియుత నిరసన

ప్రజాశక్తి నెల్లూరు

రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రులు బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ను ఖండిస్తూ గాంధీ బొమ్మ సెంటర్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు శాంతియుత ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఇండియా కూటమిపై ఉన్న అక్కస్సుతో లోక సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై ద్వేషపూరిత అమానవీయ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని కాంగ్రెస్ శ్రేణులు విమర్శించాయి.అనైతికంగా మాట్లాడిన బిజెపి నాయకులు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు ఎన్ .మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జి కె.సంజయ్ కుమార్(అడ్వకేట్), పి గణేష్ బాబు, అల్లావుద్దీన్ మోహన్, మల్లి, మోహన్, నసీమా సయ్యద్ ఉన్నారు.

ఘనంగా ఎంఎల్ఎ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వరికుంటపాడు :మండలకేంద్రమైన టిడిపి కార్యాలయం లో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాణా సంచాలు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్ర ఉమా మహేశ్వరరావు, రావేళ్ల నాగేంద్ర, దేవనబోయిన మధు, ముజ్జే లక్ష్మినారాయణ,శ్రీకాంత్ యాదవ్,నాదెళ్ల రాజా,జనసేన కన్వీనర్ నాయబ్ రసూల్, తెల్లగొర్ల వెంకటయ్య, చక్క మాధవరావు, నూనె ప్రసాద్. లాబాన్, మాలకొండారెడ్డి, పందిటి శ్రీను, వై. వెంకటేశ్వర్లు రెడ్డి, కె.వెంగయ్య ఆరోన్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు జరుపుకుంటున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి:మన ఫౌండేషన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం బెంగుళూరులోని మన్నేటి వెంకటరెడ్డి తన కార్యాలయంలో ఉదయగిరిలోని మన ఫౌండేషన్ సభ్యులు మన్నేటి స్వగృహంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నేటి మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేష్ దినదినాభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎక్కాలనీ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆయన బాటలో నడుస్తూ రాబోయే రోజుల్లో ఉదయగిరి నియోజక అభివృద్ధి మరింత పాటుపడతామనీ తెలిపారు. కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్వ రరావు, సర్పంచ్ వరలక్ష్మి, గాజుల బాబు, అంకయ్య, సుబ్బారెడ్డి, గిరీష్ రెడ్డి, చంద్రా రెడ్డి, ఖాజా రెడ్డి, లక్కు వెంకటేశ్వర రెడ్డి, బయా రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వంశీ రెడ్డి, వసంత్ పాల్గొన్నారు.

ఉదయగిరిలో వేడుకలు జరుపుకుంటున్న ..

ప్రజాశక్తి-కలిగిరి
ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన సందర్భంగా కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగప నాయుడు, చీమల తాతయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కల్లూరు చంద్రమౌళి,జనసేన మండల కన్వీనర్ బండారు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌తో 'మాలేపాటి'

ప్రజాశక్తి-కావలి: విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ను గురువారం మర్యాద పూర్వకంగా ఉండవల్లిలోని వారి నివాసంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానా యుడు, మన్నవ రవిచంద్ర లు కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ పార్టీ స్థితి గతుల గురించి, మాలేపాటి సుబ్బానా యుడు, లోకేష్ బాబుకి సవివరంగా వివరించారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ "అన్నా.. నేను మీకు అండగా ఉంటానని" భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వీరి తోపాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎస్ఐకు సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు: తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పోలీస్ స్టేషన్ కి చేరుకొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎం.రఘునాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తూ బదిలీ పై వెళ్తున్న కానిస్టేబుల్‌లు సుధాకర్, నారాయణ ను టిడిపి నాయకులు సన్మానించి వీడ్కోలు తెలిపారు. అదే విదంగా విరువూరుకి చెందిన టిడిపి యువనాయకులు మట్ల వినోద్ యాదవ్, సాఫ్ట్ వేర్ ఉద్యోగి అశీఫ్ మహ్మద్ ఎస్ఐను కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా తాను బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు.మీ అందరు సహకరిస్తే తాను కూడా అవసరమైన ప్రజాసమస్యల విషయంలో సహకరిస్తాను అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్ర ఉమా మహేశ్వరావు, రావేల్ల నాగేంద్ర, ముజ్జే లక్ష్మి నారాయణ, పోక మహేష్, నాదేళ్ల రాజా, శ్రీకాంత్ యాదవ్, దేవనబోయిన మధు, నూనె ప్రసాద్, లాబాన్, జనసేన మండల కన్వీనర్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా టిపి బానురాజు వర్ధంతి

ప్రజాశక్తి-వెంకటాచలం: సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన టిపి బానురాజు10వ వర్ధంతి తిక్కువరపాడు గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పొట్టేపాలెం సుధాకర్, మండల కన్వీనర్ ఓడూరు వెంకటకృష్ణయ్య, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని బానురాజు వర్ధంతి సభను జయప్రదం చేశారు.బానురాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వరద బాధితులకు అపస్మా రూ.8,43,310 అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: విజయవాడలో సంభవించిన వరద బాధితుల కోసం ఆత్మకూరు నియోజకవర్గ అపస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మొత్తం సేకరించిన రూ.8,43,310ల విరాళాన్ని స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంవి సుబ్బారెడ్డి, స్టేట్ మెంటర్ కృష్ణారెడ్డిలను అపస్మ ఆత్మకూరు టీంను ప్రత్యేకంగా అభినందించారు. మిగిలిన నియోజకవర్గాలు ఆదర్శంగా తీసుకుని విరాళాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ కె కోటేశ్వర రెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్‌వి రమణా రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎస్ రామ మోహన్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, మల్లికార్జున నాయుడు, శాంతినికేతన్ కరస్పాండెంట్ ప్రభాకర్, వెంకటేశ్వర రెడ్డి, చెన్నా రెడ్డి, సురేష్ బాబు, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగా ప్రసాద్‌ను ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ వంతు సహకరిస్తామని, మున్సిపల్ పరిధిలో ప్రధాన సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, మధు, మాజీ కౌన్సిలర్ నాగభూషణమ్మ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి:విశ్వోదయ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఆర్ విశ్వోదయ బాలల దినోత్సవం సందర్భంగా జరుగు గేమ్స్ , స్పోర్ట్స్ పోటీలను శుక్రవారం ఉదయం9-30గంటలకు ఎంఎల్ఎడివి కృష్ణారెడ్డి ప్రారంభిస్తారని రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జవహర్ భారతి క్రీడాప్రాంగణాన్ని విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మెన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి,ఆర్గనైజర్లు జ్యోతిశ్రీ, ప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు.



మానసిక వికాసానికి క్రీడలు అవసరం

ప్రజాశక్తి-బిట్రగుంట
మానసిక వికాసానికి క్రీడలు చాలా అవసరమని బోగోలు మండలం ఎంపిడిఒ వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని విశ్వనాధరావుపేట జిల్లా ప్రజా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడల పోటీలను గురువారం టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచేందుకే మండల స్థాయి క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని, మండల స్థాయిలో గెలుపొందిన విద్యా ర్థుని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో పాల్గొనేందుకు అవ కాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు గెలు పొ ందిన క్రీడల సర్టిఫికెట్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగ ఉపాధికి అవకాశాలు లభిస్తాయని, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడలతోపాటు ప్రతి విద్యార్థిని విద్యార్థులు యోగా చేయ డం వలన మానసిక ప్రశాంతత కలిగి విద్యలో రాణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు ,జయమ్మ ,బాలుర ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ ఠాగూర్, బాలికల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ,టిడిపి సీనియర్ నాయకులు లేళ్ళ పల్లి సుధీర్ బాబు, పైడి హర్ష, ధన్యాసి శ్రీధర్, బొంత సుధీర్, లేళ్ల పల్లి కిషోర్ బాబు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

పోషక ఆహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ తేజస్విని పేర్కొన్నారు. గురువారం స్థానిక దళితవాడ పాఠశాలలో పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పై తల్లులకు, పిల్లలకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బిడ్డ పెరుగుదలకు, ప్రసవించాక ఆరు నెలల తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు, ఆహారాన్ని కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే బాల సంజీవని, పాలు, కోడిగుడ్లు, బాలమృతంను తప్పనిసరిగా పిల్లలకు పెట్టాల్సి ఉంటుం దన్నారు. పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు బరువు ఉండాలని తెలిపారు. అనంతరం స్టాల్స్ ను ఏర్పాటు చేసి పౌష్టిక విలువల ఆకుకూరలు పిండి పదార్థాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం షబ్బీర్ ఉపాధ్యాయులు రామకృష్ణ అంగన్వాడీ కార్యకర్త సంజీవరాణి, గర్భిణులు, బాలింతలు కిశోర బాలికలు, తల్లులు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ తేజస్విని

క్షయ నిర్మూలనకు టీకా తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి
కృష్ణంపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ లో సిబ్బంది చేపడుతున్న అడల్ట్ బి సి జి టీకాల కార్యక్రమాన్ని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యా బోధకులు కలసపాటి వెంకటసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో క్షయ వ్యాధితో చాలా మరణాలు సంభవిస్తున్నాయని ఇది ఒక సామాజిక సమస్యగా అంటువ్యాధిని తెలిపారు. అందువలన 18 సంవత్సరాలు పైబడిన సుగర్ వ్యాధిగ్రస్తులు, క్షయ వ్యాధి నయమైన వారు,క్షయ వ్యాధి చికిత్స తీసుకున్న వారి ఇంటిలోని కుటుంబ సభ్యులు, 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ టీకాను తీసుకోవాలన్నారు. ఈ టీకాను ఉచితంగా అందించబడుతుందని ఈ టీకా వలన ఎటువంటి దుష్పరిణామాలు రావన్నారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్ లో స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా మొక్కలకు నీరు పోసి సిబ్బంది జ్యోతిష్యరాని, సి హెచ్ ఓ ఏ.ఎన్.ఎం జమీల రికార్డులను పరిశీలించి వారికి సలహాలు సూచనలు చేశారు.కార్యక్రమంలో టీ.బి యూనిట్ సూపర్వైజర్ భోగ్యం వెంకటేశ్వర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్ సి. హెచ్.ఓ జ్యోతిష్యరాని, ఎఎన్ఎంలు, ఎస్.కె. జమీల, ఎస్.కె.షర్మిల, ఆరోగ్య సహాయకులు చంద్రమౌళి, ఆశా కార్యకర్త శశిరేఖ పాల్గొన్నారు.

టీకాలను పరిశీలిస్తున్న అధికారి

అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్
పేదల ఆకలి తీర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అన్నారు. గురువారం టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరి నాయుడు, జిల్లా సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిల రాకతో వారికి మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మతో కలిసి అన్న క్యాంటీన్‌ను పున్న ప్రారంభించారు. డిన్నర్ ఐటమ్స్‌తో క్యాంటీన్‌కు వచ్చిన ప్రజలకు తొలిసారి ఉచితంగా అందజేశారు.స్వయంగా వారు కూడా అన్న క్యాంటీన్ లో భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించి పేదలకు ఆకలి తీరుస్తుందన్నారు. పట్టణంలోని కార్మికులు, కూలీలు పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి , టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కేత విజయభాస్కర్ రెడ్డి , సుంకర పెంచలయ్య చౌదరి, కమిషనర్ గంగా ప్రసాద్, గంగాధర్, ఎస్ఐ జిలానీ , పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు ఐ వి రమణారెడ్డి , పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని సోమశిల సచివాలయ పరిధిలో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఉదయగిరి రవి పంచాయతీ కార్యదర్శి ఎన్ పుల్లయ్యను కోరారు. గురువారం సోమశిల సచివాలయాన్ని ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు , జనసైనికులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆయన సచివాలయంలో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన సచివాలయం అధికారులు పాటించడం లేదని మా దష్టికి వచ్చిందని పంచాయతీ కార్యదర్శి కి వివరించారు. సచివాలయ సిబ్బంది తీరు మార్చు కోవాలన్నారు.కార్యక్రమంలో నరసింహ రాయల్, నరేంద్ర ధోని, ఉదయగిరి రామకృష్ణ, సత్యాల తిరుపాల్ పాల్గొన్నారు.

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణంలోని బుడం గుంట కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కోలాటం వేస్తుండగా,చిన్నపాటి గొడవ జరిగింది. దానికి న్యాయవాది జయలక్ష్మి ఆమె అనుచరులు నరేష్, ఉషారాణి ,శారద తమపై దాడి చేసి గాయపరిచారు. కావలి ప్రభుత్వ వైద్యశాలలో కూడాతాము చికిత్స పొందాం. అయినా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ, తమకు న్యాయం చేయలేదని బాధితురాలు షేక్ సోనీ,తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్" లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిఆమె మాట్లాడారు. బుడంగుంట కాలనీలో జరిగిన చిన్న పార్టీ గొడవకు తనపై న్యాయవాది జయలక్ష్మి ఆమె అనుచరులు డాడీ చేసి,తీవ్రంగా కొట్టి గాయపరిచారని తెలిపారు. మమ్మల్నే కొట్టి,మా మీదే కేసు నమోదు చేయించి, నా భర్తను జైలుకు పంపించా రని,ఈ విషయంలో మేము ఎటువంటి తప్పు చేయలేదని విలపించారు. కావలి రూరల్ పోలీసులు న్యాయవాది జయలక్ష్మి వైపే మాట్లాడుతూ, ఆమె న్యాయవాది అనే భావంతో మా పైనే కేసులు నమోదు చేసి,మేము ఇచ్చిన ఫిర్యాదు కూడా తీసుకోలేదని ఆమె వాపోయింది.మా వైపు ఎవరైనా మాట్లాడుతున్నా,వారిపై కూడా న్యాయవాది జయలక్ష్మి కేసు నమోదు చేయిస్తుందని, దీంతో మమ్ములను పలకరిం చేందుకు కూడా కొందరు భయపడుతున్నారని తెలిపారు. న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు తాళ్లూరు నాగమణి, నల్లగండ్ల కిషోర్ పాల్గొన్నారు.

బాల రామయ్యకు నివాళులు

ప్రజాశక్తి-కోవూరు : టిడిపి సీనియర్ నాయకులు బాల రవి తండ్రి బాల రామయ్య ఇటీవల మృతిచెందారు. గురువారం కోవూరులోని పారువేట వీధిలోని వారు గృహంలో పెద్దకర్మ హాజరైన మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, చముకుల కృష్ణ చైతన్య, ఎంపిటిసి యద్దల పూడి నాగరాజు, నాటకరాణి వెంకట్, ముసలి సుధాకర్, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.


నివాళి అర్పిస్తున్న నాయకులు

పౌష్టికాహార మహోత్సవాలు.

ప్రజాశక్తి-కలిగిరి :పౌష్టికాహారం మహోత్సవంలో భాగంగా వింజమూరు ప్రాజెక్ట్ పరిధిలోని మండలంలోని తూర్పు మాల పాలెం ఎస్సి కాలనీలో అంగన్‌వాడీ సెంటర్ లో టీచర్ ఉమ మహేశ్వరి, సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా కిశోర్ బాలికలకు భేటీ బాచావు బేటి పడావో, ఇనోమియా రక్తహీనతకు గురికాకుండా ఉండడానికి జాగ్రత్త తీసుకోలేని అంశంపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో మునగ మొక్కను నాటి దానివల్ల మన ఆరోగ్యం ఎంతో మేలు చేస్తుందని వివరించారు కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-కావలి: విజయవాడ ప్రకాష్ నగర్లోని సిహెచ్.ఎస్.పి.ఆర్.ఎం.సి ఎలిమెంటరీ స్కూల్లో 126 మంది విద్యార్థులకు కావలి పట్టణానికి చెందినఆటోడ్రైవర్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలోసంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పి.నాగమణి,ఉపాధ్యాయులు డి.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కావలి.:గ్రామసభల నిర్వహణలో రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు సాధించడం హర్షనీయమని కావలి జనసేనపార్టీనాయకులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చెన్నాయ పాలెం,పెద్ద పట్టపు పాలెం పంచాయతీ జనసేన నాయకు లు గంగనగారి గిరిబాబు ఆధ్వ ర్యంలో టిడిపి నాయకులు బిజెపి నాయకులు అందరూ కేక్ కట్ చేసి,సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు గుంటుపల్లి క్రిష్ణయ్య, గిరిబాబు,జనసేన నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి-కావలి:కావలి మండల పరిధిలోని బాలకృష్ణారెడ్డి నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం కావలి ఎం.ఈ.ఓ-1బి. గోవిందయ్య పాఠశాలను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మధ్యాహ్నభోజన నిర్వాహకులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులకు కూడా పాఠశాల నిర్వహణలో తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి అందరూ దోహదపడాలని కోరారు.

సన్మానిస్తున్న దృశ్యం

సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి-కలిగిరి :మండల కేంద్రమైన కలిగిరి టొబాకో బోర్డు లావాదేవీలు ముగియడంతో పలు కంపెనీల బయర్లు ఆక్షన్ సూపరింటెండెంట్ మహేష్ , ఆర్ ఎం లక్ష్మణ్ రావు, ఫిల్డ్ ఆఫీసర్ సంతోష్‌లను ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు, బయర్లు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్ -17 స్కూల్ గేమ్స్ ను గురువారం ప్రారంభించారు. మండలంలోని ఆరు ప్రభుత్వ, రెండు ప్రయివేట్ పాఠశాల నుంచి మొత్తం 100 మంది విద్యార్థులు మొదటి రోజు ఆటల పోటీలలో పాల్గొన్నారు. తొలి రోజు వాలీబాల్, ఖోఖో, చెస్, యోగా, కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్ ప్రారంభ మ్యాచ్ ను టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డిలు ప్రారంభించారు. గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గ, జిల్లా స్థాయిల ఆటల పోటీల్లో పాల్గొంటారు. వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, విద్యా కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు ఆటల పోటీలను పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-సంగం
సంగం జెడ్పీ హై స్కూల్ లో ఎంఇఒ మల్లయ్య,హెడ్మాస్టర్ బుజ్జయ్య అండర్ 14 అండర్ 17 స్కూల్ గేమ్స్ ప్రారంభించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు మొదటి రోజు ఆటల పోటీలలో పాల్గొని ఉత్సాహంగా ఆడారు. మొదటి రోజు పీడీ అంజయ్య ఆధ్వర్యం లో రన్నింగ్ రేస్ ,షార్ట్ పుట్, డిస్కస్ త్రో , జావలిన్,హై జంప్,లాంగ్ జంప్ ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి జిల్లా స్థాయిలలో ఆటల పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

వినతిపత్రం సమర్పిస్తున్న కమిటీ సభ్యులు

సబ్ కలెక్టర్‌ను కలిసిన 'ఇసకల'

ప్రజాశక్తి-కావలి: కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజని గురువారం జిల్లా ఎస్‌సి సి.అండ్ ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఇసకల సాయి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో న్యాయ వాదులు చంద్రశేఖర్ రెడ్డి, కరణం అరవింద్ లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టర్‌కు ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని, రాబోయే వర్షాకాలంలో కాలంలో వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆయా మండలాల పరిధిలోని వి.ఆర్ఒ.,సెక్రటరీ లకు తగిన సూచనలు ఇచ్చి, వ్యాధి నివారణకు దోహద పడాలని కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

పాఠశాలలో ఆకస్మిక తనఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం, నువ్వూరుపాడు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖా ధికారి-2 కె చలపతి గురు వారం ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లల హా జరు, మధ్యాహ్న భోజన రికార్డులు, స్కూ ల్ ఆఫ్ అస్పేషన్ వివరాలు పరిశీలించారు. అనం తరం విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మల గంగాధర్ రెడ్డి, తిరుపాలు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు:మండల స్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రీడోత్సవాలు ఉత్సాహంగా ముగిశాయి.ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన 110 మంది క్రీడాకారులకు సాహ్ ఫౌండేషన్ వారు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, సాహ్ ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మొక్కజొన్న ,సజ్జ పంటలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి:మండల పరిధిలోని శకునాలపల్లి క్రిష్ణంపల్లి రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా గురు వారం శకునాలపల్లి కృష్ణం పల్లి గ్రామాలలో రైతులు వేసిన మొక్కజొన్న సజ్జ పంటలను ఆయన పరిశీలించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగుకారణంగా ఎక్కువగా నష్టం జరిగినట్టు గుర్తించారు. ఈ కత్తెర పురుగును నివారించడానికి ఇమామెట్టిన్ బెంజోయేట్ 5 ఎస్ జి 200 గ్రాములు ఒక హెక్టారుకు లేదా నవల్యూరాన్ 10 ఈ సి750 ఎం ఎల్ ఒక హెక్టార్ కి పిచికారి చేయాలన్నారు. అనంతరం గ్రామాలలో ఉన్న రైతులతో మాట్లాడి వారు వేసుకున్న పంట వివరాలను తెలుసుకొని తగిన సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం ఇబ్రహీంపేట చిన్న బజార్ కూడలిలో గురువారం కావలి రూరల్ సిఐ పాపారావు ఆధ్వర్యంలో బిట్రగుంట ఎస్ఐ బొజ్జ పత్రాలు లేని వాహనాలకు చలానాలు వేసి ,హెల్మెట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ పాపారావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని, అట్లా లేనిపక్షంలో చలానా తప్పనిసరిగా కట్టాలని, వాహనదారుడు తప్పనిసరిగా పత్రాలు తీసుకొని రావాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Before The VI Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 128 / 2024

1. Konduru Janaki and 4 others - Claimants
Versus
1. Nasina Seenaiah and 2 others - Respondents

Notice

To,
R3. Kumari Ramesh, S/o **Papaiah,**
Driver of the Auto bearing No. AP-26-TC-1758, R/o. Lakshmipuram, Ramachandrapuram, Vidavalur Mandal, SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-09-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.రమేష్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 500 / 2020
O.S.No. 113 / 2009

Sk. Asif ... Decree Holder
Vs
M. Bala Krishna ... Judgment Debtor

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే15-10-2024ది**న **ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District Registration, Kovur, Sub- registration, Kovur Mandalam, Pothireddy palem Panchayat, Pothireddypalem Village, in S.No.207 total extent dry land is Ac.3.00 out of which enjoyment Ac.0.85 cents in which Ac.0.42 1/2 cents land bounded by the said land and the said mineral water factory by name Kishan Industries : **East :** Land belongs to Sk.Kalesh, **South :** Sugar Factory, **West :** Land belongs to the defendant, **North :** Road.
DHR Value of **Rs.10,00,000 /-**
Field Assistant Value of **Rs.2,52,00,000 /-**
Market Value of **Rs.52,45,350 /-**

షేక్.అన్వర్ బాషా, బి.కాం., ఎల్.ఎల్.బి.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.